# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గ్రూప్-1 ప్రత్యేకం
తెలంగాణ కరెంట్ అఫైర్స్
నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 31.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 357 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

శుక్రవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-47. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి ఉదయం 9-38 వరకు, తదుపరి నవమి. నక్షత్రం: శతభిషం ఉదయం 6-14 వరకు, తదుపరి పూర్వాభాద్ర తెల్లవారుజామున 4-48 వరకు. వర్జ్యం: పగలు 12-15 నుంచి పగలు 1-46 వరకు. రాహుకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-13 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-18 నుంచి ఉదయం 9-10 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-32 వరకు. అమృతకాలం: రాత్రి 9-16 నుంచి రాత్రి 10-46 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




రాజముద్ర నుంచి చార్మినార్‌ను తొలగించే దిశగా కాంగ్రెస్ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ గురువారం చార్మినార్ వద్ద ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, మాగంటి గోపీనాథ్, మాజీ మంత్రి పొన్నాల, నేతలు

# రాజముద్రపై అరాజకీయం

## చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను అవమానించడమే: కేటీఆర్

- రాజకీయ కుట్రతోనే చిహ్నంలో మార్పులు
- రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు
- సోనియాను బలిదేవత అంటూ రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలను ప్రజలు మరిచిపోలేదు
- ఉద్యమకారుల్ని పొట్టనబెట్టుకున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- చార్మినార్ వద్ద బీఆర్ఎస్ నేతల నిరసన

హైదరాబాద్/ సిటీబ్యూరో, మే 30 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు రాజకీయ కుట్రతోనే రాష్ట్ర రాజముద్రలో మార్పులు చేస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. చిహ్నంలో చార్మినార్ చిత్రం లేకుండా చేయడమంటే హైదరాబాద్ ప్రజలను అవమానించినట్టేనని మండిపడ్డారు. తెలంగాణ రాజముద్ర నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్ చిత్రాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నో పోరాటాలు, మరెన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖంగా నిర్ణయాలు తీసుకుంటున్నదని విమర్శించారు. చారిత్రక ఆనవాళ్ల విషయంలో కాంగ్రెస్ సర్కారు రాద్ధాంతం చేస్తున్నదని ఫైరయ్యారు. రాష్ట్ర ముద్రలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావుగౌడ్, పొన్నాల లక్ష్మయ్య, కేశవరావు, ఎమ్మెల్యే › 3వ పేజీలో

# చిహ్నంపై పీఛేముడ్

## అధికారిక చిహ్నం మార్పులపై తెలంగాణవాదుల నిరసన.. వివిధ వర్గాల నుంచి వ్యతిరేకత

## నిర్ణయాన్ని వాయిదా వేసిన కాంగ్రెస్ సర్కార్.. అసెంబ్లీలో చర్చించాకే తుదిరూపు: రేవంత్

- చర్చల దశలోనే ప్రభుత్వ లోగో మార్పు
- రాష్ట్రగీతంగా 'జయ జయహే తెలంగాణ'
- పూర్తి గీతం నిడివి 13.30 నిమిషాలు
- సంక్షిప్త గీతం 2.30 నిమిషాలు మాత్రమే
- జూన్ 2న ఉత్సవాల్లో గీతావిష్కరణ
- కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ప్రజా సంఘాల నేతలతో భేటీలో సీఎం వెల్లడి
- మంచి సంగీతాన్ని ఎంచుకునే హక్కు కవిదే! తప్పెట్లయితది?: కోదండరాం



గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాదరావు, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): 'జయజయహే తెలంగాణ' గేయాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించిన ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో వెనకడుగు వేసింది. లోగోలో ఉన్నవి తీసేసి, లేనివి తీసుకొచ్చి పెట్టాలన్న సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం కావడం, విపక్షాలు, ఉద్యమకారులే కాకుండా సామాన్య ప్రజల నుంచీ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతోనే చిహ్నం విషయంలో రేవంత్‌రెడ్డి వెనక్కి తగ్గినట్టు తెలుస్తున్నది. అందులో భాగంగానే క్యాబినెట్‌లో చర్చించి వీటిపై నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గురువారం సచివాలయంలో కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి, రాష్ట్ర మంత్రులు, సీపీఐ, సీపీఎం ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 'జయజయహే తెలంగాణ' గేయాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించినట్టు ప్రకటించారు. దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా జూన్ 2న ఈ గీతాన్ని ఆవిష్కరించి, జాతికి అంకితం › 3వ పేజీలో

### కేసీఆర్‌కు ప్రత్యేక ఆహ్వానం

దశాబ్ది ఉత్సవాల కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించనున్నది. ఉత్సవాల్లో పాల్గొనాలంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్ లేఖ రాసినట్టు తెలిసింది. లేఖతోపాటు అధికారిక ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందజేయాల్సిందిగా ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావుకు ముఖ్యమంత్రి సూచించినట్టు సమాచారం. శుక్రవారం కేసీఆర్ కార్యాలయానికి వెళ్లి లేఖతోపాటు ఆహ్వానపత్రికను అందిస్తారని తెలిసింది.

### తెలంగాణను వ్యతిరేకించిన పార్టీలతో సీఎం చర్చలు

- సీపీఎం, ఎంఐఎంలతో భేటీపై వివాదం
- బీఆర్ఎస్, బీజేపీలకు అందని పిలుపు › 3

# కాంగ్రెస్‌లో గడబిడ!

- పాలన ఇంకా గాడిన పడనేలేదు.. ఎందుకీ అనవసర వివాదాలు?
- గ్యారెంటీలపై జనంలో వ్యతిరేకత
- సొంతపార్టీ నేతల్లో అంతర్మథనం
- అధిష్ఠానానికి అందిన ఫిర్యాదులు
- అధికారిక లోగోపై వెనక్కి తగ్గడం వెనక అసలు కారణం ఇదేనా? › 8



## విజయవంతంగా 'అగ్నిబాణ్'

- స్టార్టప్ సంస్థ అగ్నికుల్ కాస్మోస్ ఘనత
- మొదటిసారి 3డీ ప్రింటెడ్ ఇంజిన్ వినియోగం › 11

## ముగ్గురు తాసీల్దార్లు పరార్

- సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమంగా పట్టాల తయారీ
- మాజీ వీఆర్వో సహా ముగ్గురు రిమాండ్‌కు తరలింపు › 8



## 'ఉపాధి'పై కేంద్రం పిడుగు!

- రెండేండ్లలో 8 కోట్ల మంది కార్మికుల తొలగింపు › 11
- 2022-23లో నమోదిత కార్మికుల్లో 20% మంది కట్
- ఐదేండ్లలో ఇదే అత్యధికం
- పౌరసంఘాల నివేదిక వెల్లడి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 67 | 137 | 231 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 159 | 262 |

Conditions Apply

Issued in the interest of consumers


• కేరళను తాకిన నైరుతి



నైరుతి రుతుపవనాలు కేరళను తాకిన నేపథ్యంలో కోచిలోని మెరైన్‌డ్రైవ్‌లో దట్టంగా కమ్ముకున్న మేఘాలు

• ఆదిలాబాద్‌లో రోడ్డెక్కిన రైతులు



విత్తనాల సరఫరాలో సర్కారు నిర్లక్ష్యంపై అన్నదాత రోడ్డెక్కాడు. ఆర్సీహెచ్-369 విత్తనాల కోసం వారం రోజులుగా పడిగాపులు పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం ఆదిలాబాద్‌లో ఆందోళనకు దిగిన రైతులు

# వాన వస్తున్నది!.. విత్తనం ఏది?

## 10లోగా రుతుపవనాలు

- 11 నాటికి తెలంగాణ అంతటా నైరుతి విస్తరణ
- చల్లని కబురు చెప్పిన భారత వాతావరణశాఖ
- జూన్ 1-3 మధ్య వివిధ జిల్లాలకు వర్షసూచన

నైరుతీ రుతుపవనాలు ముందే వచ్చాయి. గురువారం ఉదయం మాన్‌సూన్ లక్షద్వీప్ మీదుగా కేరళ తీరాన్ని తాకినట్టు భారత వాతావరణశాఖ ప్రకటించింది. జూన్ 10 నాటికి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తాయని వెల్లడించింది. అంతకుముందే జూన్ 1 నుంచి మూడు రోజుల పాటు పలుజిల్లాల్లో వర్షాలు పడుతాయని తెలిపింది. › 5

## అసమర్థ సర్కారిది



- ప్రభుత్వ చేతికానితనం వల్లే విత్తన కొరత
- పాలన గాలికొదిలి.. అధికారిక చిహ్నాలు మార్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ బిజీ
- రైతులు పడిగాపులు పడుతున్నా..
- విత్తన కొరత లేదంటూ మంత్రి ప్రకటనలు
- శ్వేతపత్రం ప్రకటించాలి: జోగు రామన్న

› 5

## పత్తి విత్తనాల సరఫరా సగమే!

- అంచనాలో ప్రభుత్వం విఫలం
- 1.26 కోట్ల ప్యాకెట్లు అవసరం
- అందుబాటులో ఉన్నవి 68 లక్షలే
- డిమాండ్ లేని విత్తనాలు ఇచ్చి..
- కొరత లేదని చెప్తున్న ప్రభుత్వం
- పచ్చిరొట్ట పంపిణీలోనూ అదే తీరు
- 1.41 లక్షల క్వింటాళ్లకు ప్రణాళిక
- అందుబాటులో 79 వేల క్వింటాళ్లే

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా పత్తి, పచ్చిరొట్ట విత్తనాల కొరతకు సరఫరా లోపమే కారణమా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఓవైపు రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచినట్టు ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం సకాలంలో విత్తనాలు లభించని పరిస్థితి నెలకొన్నది. ప్రణాళిక › 5వ పేజీలో

# విత్తనాలు అందించే బాధ్యత కలెక్టర్లదే

- రాష్ట్రంలో ఎక్కడా విత్తనాల కొరత లేనేలేదు
- అవసరాల మేరకు జిల్లాలకు విత్తనాల సరఫరా
- అందుబాటులో 68 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు
- జూన్ 5 నాటికి మిగిలినవీ సరఫరా చేయాలి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): అవసరమైన పత్తి, పచ్చిరొట్ట విత్తనాలను జిల్లాలకు సరఫరా చేశామని, వాటిని సక్రమంగా రైతులకు అందించే బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఇక నుంచి ప్రతి రోజు జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విత్తనాల విక్రయ కేంద్రాలను పరిశీలించాలని, రైతులకు ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. పత్తి విత్తనాల కొరతపై అధికారులు, కంపెనీలతో గురువారం › 5వ పేజీలో

## కావాలనే రైతులతో చెప్పులు పెట్టిస్తున్నరు



- పడిగాపులుగా చిత్రీకరిస్తున్నరు
- రైతులెవరూ బారులు తీరట్లేదు
- అవసరమైన విత్తనాలే ఇస్తున్నం
- కాంగ్రెస్ నాయకుడు కోదండరెడ్డి

› 5

# మోదీ వర్సెస్ గడ్కరీ



- బీజేపీ అగ్రనేతల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం?!
- గడ్కరీని ఓడించేందుకు మోదీ-షా పావులు
- వారికే చెక్ పెట్టడానికి నితిన్ ప్రతివ్యూహం
- ఎన్నికల రిజల్ట్‌ను బట్టి ఎలా వెళ్లాలో ప్లాన్?!
- ఆరెస్సెస్ నాయకత్వం ద్వారానే ముందుకు?
- జాతీయ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ › 11

## ఏడు దశల నిరాశ

- సుదీర్ఘ పోలింగ్ కలిసొస్తుందనుకొన్న బీజేపీ
- 400 సీట్లు వస్తాయని తొలుత గప్పాలు
- తొలి దఫా నుంచే మారిన పరిస్థితులు
- సర్వేల్లో ప్రతికూలత.. క్యాడర్‌లో నిస్తేజం
- ఒత్తిడిలో మోదీ.. అందుకే విద్వేష వ్యాఖ్యలు
- రాజకీయ విశ్లేషకుల అంచనా › 11

## తుది అంకానికి లోక్‌సభ పోరు

- రేపు చివరిదశ పోలింగ్
- ముగిసిన ప్రచార పర్వం
- 8 రాష్ట్రాల్లోని 57 స్థానాలకు ఎన్నికలు
- 4న ఫలితాల వెల్లడి › 11

## ఆకలేస్తుంది

# నాన్నా..లే!



### రక్తం వొస్తుంది.. నొప్పయితుంది!

- తండ్రి మృతదేహం వద్ద రెండేండ్ల కొడుకు రోదన
- విజయవాడ హైవేపై బైక్‌ను ఢీకొట్టిన డీసీఎం
- పాల ప్యాకెట్ కోసం బయటకురాగా ప్రమాదం
- అక్కడికక్కడే తండ్రి మృతి.. కుమారుడికి గాయాలు
- 3 నెలల కిందటే నగరానికి వచ్చిన కుటుంబం

'నాన్నా లెవ్వు.. ఇంటికిపోదాం. రక్తం వొస్తుంది. నొప్పయితుంది.. లే నాన్నా.. ఆకలేస్తుంది' నడిరోడ్డుపై తండ్రి మృతదేహం వద్ద రెండేండ్ల కొడుకు రోదన ఇది. కొడుకు ఆకలి తీర్చడం కోసం పాల ప్యాకెట్ తెచ్చేందుకు బాబుతో కలిసి బయటకు వచ్చిన తండ్రిని డీసీఎం రూపంలో మృత్యువు కబళించింది. ఆ పసివాడి కండ్ల ముందే తల్లడిల్లి తండ్రి కన్నుమూశాడు. నాన్న లేడని, పలకలేడనీ తెలియని ఆ పసివాడు రక్తపుమడుగులో తండ్రి మృతదేహాన్ని చూస్తూ రోదించడం అక్కడున్న అందరినీ కలచివేసింది. ఈ విషాద ఘటన రంగారెడ్డి జిల్లా విజయవాడ జాతీయ రహదారిపై ఇనామ్‌గూడ కమాన్ దగ్గర గురువారం ఉదయం చోటుచేసుకున్నది. › 8

# ఏడేండ్ల ముందే క్యాన్సర్ గుర్తింపు!

- ప్రత్యేక ప్రొటీన్లను బట్టి కొంతమేర సాధ్యమేనంటున్న యూకే పరిశోధకులు
- ఆశాజనక ఫలితాలు వస్తే లక్షల మంది ప్రాణాలను కాపాడేందుకు అవకాశం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): క్యాన్సర్ మహమ్మారిని ముందస్తుగా గుర్తించకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా ఏటా కోటి మందివరకూ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి ముదరకముందే గుర్తించి సరైన చికిత్సను తీసుకొంటే లక్షలాది మంది ప్రాణాలను కాపాడొచ్చు. ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ పాపులేషన్ హెల్త్ క్యాన్సర్ ఎపిడమాలజీ యూనిట్ పరిశోధకులు ఈ దిశగానే రెండు వేర్వేరు అధ్యయనాలను చేపట్టారు. వీటిద్వారా 19 రకాల క్యాన్సర్లను కలుగజేసే › 11వ పేజీలో